


ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 08 జూలై , 2025 | పేజీలు : 06


# లింగానిర్ధారణ స్కానింగ్ సెంటర్ సీజ్

## పోలీసుల విచారణలో డాక్టర్ శివకుమార్, ల్యాబ్ యాజమాని పాండు

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో ఇద్దరు మహిళలకు అబార్షన్ చేసిన సంఘటనలో డాక్టర్తో పాటు లింగ నిర్ధారణ కోసం స్కానింగ్ చేసిన స్కానింగ్ సెంటర్ యాజమానిని పోలీసులు సోమవారం అదుపులో తీసుకున్నారు. వివరాల ప్రకారం ఆదివారం అర్ధరాత్రి పక్క సమాచారంతో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఓటీ పోలీసులు పట్టణంలోని గాయత్రి ఆసుపత్రిని తనిఖీలు చేశారు. వివాహిత మహిళలు ఇద్దరు వేర్వేరుగా పట్టణంలోని శ్రీ లక్షినర్సింహ స్వామి స్కానింగ్ సెంటర్లో జూన్ 30న ఒకరు. జూలై 3న మరొకరు స్కానింగ్ చేయించుకోగా వారికి ఆడ పిల్లలు ఉన్నట్లు లింగ నిర్ధారణ చేశారు. ఈ క్రమంలో ఆ ఇద్దరు మహిళలు వేర్వేరుగా గాయత్రి ప్రైవేటు ఆసుపత్రి డాక్టర్ శివకుమార్ను కలిసారు. దీంతో ఆదివారం ఆర్ధరాత్రి గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రి అబార్షన్ చేసి వారిని ఆబ్జర్వేషన్లో ఆసుపత్రిలోనే ఉంచాడు. పక్కా సమాచారంతో ఎస్ఓటీ పోలీసులు గాయత్రి ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించి ఆబార్షన్ చేయించుకున్న మహిళలను ఆరా తీయగా నిజమని తేలడంతో అబార్షన్ చేసిన డాక్టర్ హీరేకార్ శివకుమార్ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

**ఆసుపత్రిని తనిఖీలు చేసిన వైద్య, పోలీస్ అధికారులు**

పట్టణంలోని గాయత్రి ఆసుపత్రిని, శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి ల్యాబ్ను డిప్యూటీ డీఎంహెచ్వో యశోద పట్టణ సీఐ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు చేశారు. డాక్టర్ శివకుమార్ గతంలో స్వాతి పేరు మీద ఆసుపత్రి నాడపగా నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో జిల్లా వైద్యాధికారులు తనిఖీలు చేసి సీజ్ చేశారు. ఆ ఆసుపత్రికి మరల గాయత్రి ఆసుపత్రి అని పేరుతో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నాడు. ఆసుపత్రి అనుమతులు డాక్టర్ శివకుమార్ పేరుతో కాకుండా మరో ఇద్దరు డాక్టర్ల పేరుతో అనుమతి తీసుకుని, ఇలాంటి పనులకు ఒడిగడుతున్నాడు. ఆసుపత్రికి వచ్చే డాక్టర్ల పేర్లు రికార్డులో ఉన్నాయి కాని వారు అందుబాటులో లేరని, ఆసుపత్రిలో ఇద్దరు వివాహితలకు అబార్షన్ జీరిగిన విషయం నిర్ధారణ కావడంతో ఆసుపత్రి అనుమతి పత్రాలను, రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు డిప్యూటీ డిఎంహెచ్ఓ యశోధ తెలిపారు. అనంతరం శ్రీ లక్ష్మి నర్సింహస్వామి ల్యాబ్ను పట్టణ సీఐ రమేష్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రమేష్ మాట్లాడుతూ గాయత్రి ఆసుపత్రిలో అబార్షన్ జరిగిన మహిళలు ఇద్దరు గత నెల 30, ఈనెల 8వ తేదీన ఈ ల్యాబ్లోనే స్కానింగ్ చేయించుకున్నట్లు రికార్డులో పేర్ల నమోదైనాయని అన్నా రు. ఆ ఆధారంతో ల్యాబ్లో ఉన్న స్కానింగ్ మిషన్తో పాటు ఆడిస్క్, పేషంట్ల పేర్ల నమోదు రికార్డును స్వాధీనం. చేసుకుని, ల్యాబ్ యాజమాని దంతూరి పాండును అదుపులోకి తీసుకుని ల్యాబ్ను సీజ్ చేశామని చెప్పారు. అదే విధంగా అబార్షన్ చేయగా పిండాలను డీఎన్ఏ టెస్టులకు పంపబడుతాయని, డాక్టర్ శివకుమార్, ల్యాబ్ యాజమాని దంతూరి పాండులపై కేసు నమెదు చేశామని, పూర్తి సమాచారం కోసం విచారణ జరుపుతున్నాట్లు చెప్పారు. ఆయన వెంట పట్టణ ఎస్సై లక్ష్మి నారాయణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.







# 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

## ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ




**ప్రజాపక్షం/మోటకొండూర్ :** దేశ వ్యాప్తంగా ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు బోలగాని సత్య నారాయణ పిలుపు నిచ్చారు. ఆయన సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలో ఏఐటియుసి, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కొరకు నిర్వహిస్తున్న సమ్మెకు వామపక్ష శ్రామికులు అందరు కలిసి రావాలని అన్నారు. బిల్డింగ్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీరకాయల మల్లేశం, ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులు గాదెగాని మాణిక్యం, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు కొల్లూరు మల్లేశ లు సంయుక్తంగా మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత వేగంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని, బ్రిటిష్ కాలం నుండి నాటి నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించి నాలుగు లేబర్ కోడ్లు రద్దు పరచాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ చట్టాలు లేబర్ కోడ్స్ లాంటి శాసనాలు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నాలు నరేంద్ర మోడీ సర్కారు అవలంబిస్తున్నదని, నిత్యవసర వస్తువుల ధరలు విచ్చలవిడిగా పెంచుతూ పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచుతూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నాయని అన్నారు. కనీస వేతనము రూ.26 వేలు ఇవ్వాలని ఈఎస్ఐ,పిఎఫ్,బోనస్ వర్తింపజేయాలని ప్రతి కార్మికునికి కనీస పెన్షన్ ను రూ.5 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆయా జిల్లాలలో ఆయా మండల కార్యాలయాల వద్ద నిరసన తెలిపి వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోళ శ్రీను, జీవిలికపల్లి నరసింహ, బోలగాని అశోక్, బీరకాయల మధు, బొట్ల అశోక్, సిద్దుల కుమారస్వామి, చీరాల సత్యనారాయణ, బోల్ల మధు, వెంకటేష్, బోగారం పాండు, మారబోయిన హిమలష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కువ అంచనాలతో ఇబ్బంది పడొద్దు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ హనుమంతరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలను తొందరగా పూర్తి చేసుకుని గృహప్రవేశాలు చేయాలని లబ్దిదారులకు సూచించారు. తక్కువ ఖర్చుతోనే ఇంటి నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూసుకోవాలని, ఎక్కువ అంచనాలతో నిర్మాణాలు చేసి ఇబ్బంది పడకూడదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారావు, ఎంపీడీవో రాములు నాయక్, డిప్యూటీ తహసిల్దార్ సఫియోద్దీన్, ఆర్ఐ మల్లికార్జున రావు, ఏపీవో రమేష్, పంచాయతీ కార్యదర్శి జనరంజల్, సిసి భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి, సంఘ బంధం అధ్యక్షురాలు కోస్న పావని, వివోఏ సరిత తదితరులు పాల్గొన్నారు.





## మొబైల్ అసోసియేషన్ దాతృత్వం అభినందనీయం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ఇటీవల మరణించిన గేండ్ల యాదగిరి కుటుంబానికి మొబైల్ వర్కర్స్, మొబైల్ షాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేయడం అభినందనీయమని మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ ఇలాంటి ఆర్థికసాయం చేసుకోవడం చాల ఆనందంగా ఉందన్నారు. సోమవారం వైట్ హౌజ్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వేణారెడ్డి చేతుల మీదుగా రూ.లక్షా 50వేల రూపాయలను యాదగిరి కుటుంబ సభ్యులకు అందజేశారు. మొబైల్‌షాపు అసోసియేషన్ అధ్యక్షులు గౌస్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ సూరి, కోశాధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

## 9న దేశవ్యాప్త సమ్మె

**ప్రజాపక్షం/నూతన్‌కల్:** ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి తోట్ల ప్రభాకర్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వేల్ఫేర్ బోర్డు ఏర్పాటు, హెల్త్‌కార్డులు, ప్రమాద బీమా, కార్మికుల పిల్లలకు ఉచిత విద్య అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏడుకొండలు, నాగేశ్వరరావు, అవిలమల్లు సోమేష్, ఆంజనేయులు, సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మ శ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణ మాధిగ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు సురారం రాజు, ప్రధాన కార్యదర్శి బాలేంల నరేష్, అధికార ప్రతి నిధి పనుమటి సతీష్, మండల నాయకులు డప్పు మల్లేష్, అలువాల శంకర్, బాలెంల బుచ్చి మల్లయ్య, నీర్మాల వెంకన్న, గజ్జెల్లి కృష్ణ, బాలెంల రాజు, పనుమటి సుధీర్, పోలికేక బాబురావు, ఆయోద్య, డప్పు యాదగిరి, వంశి, ఇటిక్యాల లింగయ్య తధితరులు పాల్గొన్నారు.



## క్షయవ్యాధి రాకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు



**ప్రజాపక్షం/పెన్‌పహడ్:** క్షయవ్యాధి రాకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఎంపిహెచ్ ఇవో భూతరాజు శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామంలో నిక్షయ్ శివిర్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్యాంపులో 58 మందికి తెమడ నమూనాలను సేకరించి బినాట్ ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా రాత్రిపూట జ్వరం రావడం, ఆకలి మందగించడం, బరువుతగ్గటం వంటి లక్షణాలు ఉన్నచో క్షయ లక్షణాలు గా గుర్తించి మీ సమీపంలో ఆశా, ఎఎన్‌ఎం లను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా మందులు వేసుకుంటే ఆరు నెలల్లో పూర్తిగా తగ్గిపోతుందని అన్నారు. వర్షకాలం ప్రారంభం కావడంతో ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది భూతరాజు సైదులు, లింగాల రాజు, ప్రిన్స్, ప్రేమ్‌కుమార్, పెద్ద సైదమ్మ, ఆశా కార్యకర్తలు రమాదేవి, రమణ, శారధ, అలివేలు, లలిత పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఆధ్వర్యంలో యువ వికాస్



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** లక్షమంది విద్యార్థులకు ప్రేరణ కలిగించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఇంటర్‌నేషనల్ సూర్యాపేట ఆధ్వర్యంలో పాఠశాల, జూనియర్ కళాశాల స్థాయిలో యువ వికాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ప్రపంచంలో పోటీతత్వం పెరిగిందని, నైపుణ్యాలు పెంపోందించుకునే వారే రాణించ గలుగుతారని అన్నారు. వ్యక్తిత్వ వికాస శిక్షకులు పూర్ణ శశికాంత్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలు అదిరోహించాలంటే ప్రారంభ ధశ నుండే ఒక లక్ష్యాన్ని అలవర్చుకోవాలన్నారు. వాటిని ఎలా సాధించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ సూర్యాపేట రీజియన్ వికాస్ యూత్ లీడర్ స్కూల్ ఎడ్యుకేషన్ నూకల వెంకటరెడ్డి, జోన్ చైర్మన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గుండాలక్ష్మయ్య, పాశం అనంతరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, హెల్త్ సూపర్‌వైజర్ జాన్‌పాషా, అధ్యాపకులు రమేష్, చాంప్ల నరేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సాధనకు తహసీల్దార్‌కు వినతి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట నియోజకవర్గ సాధన ఉద్యమంలో భాగంగా సోమవారం నియోజకవర్గ సాధన సమితి నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షుడు రెబ్బసు రాములు మాట్లాడుతూ 1952లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పడి ఎందరో మహానుభావులు పాలించి, ఎమ్మెల్యేలుగా గెలుపొంది రామన్నపేటకు ప్రాతినిధ్యం వహించారని, 2008లో డిలిమిటేషన్ కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేటను రద్దు చేయడం జరిగిందని, తిరిగి పునర్విభజనలో భాగంగా 2026లో పాత నియోజకవర్గమైన రామన్నపేటను తిరిగి నియోజకవర్గంగా కేంద్రం అమలు చేసే అవకాశాలు ఉన్నందున సహకరించాలని అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి లింగయ్య, కన్నెగంటి వెంకటేశ్వరాచారి, యాదాసు లక్ష్మణ్, ఎస్‌కె.చాంద్, ఎండి.ఫజల్, ఎర్ర రమేష్‌గౌడ్, గంగాపురం యాదయ్య, పరిటాల రవి, వర్కాల గోపాల్, నోముల శంకర్, జెట్టి శివకుమార్, బందెల అశోక్, బత్తుల సత్తయ్య, వీరమల్ల ముత్తయ్య, యాదగిరి, శ్రీరామోజు నరసింహాచారి, బొడ్డుపల్లి కాదయ్య, రాములు, బొడ్డు శంకరయ్య, పెండెం రవీందర్, మొగిలి కృష్ణ, కర్రె మల్లయ్య, కూనూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/కోదాడ:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో యావత్ ప్రజానికం పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కోదాడలో ని సుందరయ్య భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజేపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చ ట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి కార్మికులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముల్కలపల్లి రాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఎం.ముత్యాలు, దాసరి శ్రీనివాస్, రహిమాన్, శ్రీను పాల్గొన్నారు.



## బురదమయంగా సిసిరోడ్డు

**ప్రజాపక్షం/మునగాల:** కొద్దిపాటి వర్షానికే సిసి రోడ్డు బురదమయంగా మారి ఎటు వెళ్లలేని పరిస్థితి దాపురించింది. మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో పలు వీధుల్లో డ్రైనేజీ సమస్య వల్ల సిసిరోడ్డుపై నీళ్లు నిలవడం వల్ల కొద్దిపాటి వర్షానికే రోడ్డు చిత్తడిగా మారిపోతుంది. దీంతో గ్రామంలో పారిశుద్ధ్య సమస్య మరింత పెరిగిపోతుందని మాజీ జడ్పిటిసి కోలా ఉపేందర్‌రావు ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో పెద్ద వర్షాలు పడితే మరింత ఇబ్బంది అయ్యే అవకాశం ఉందని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేటికి పరిష్కారం దొరకలేదని, గత సంవత్సరం ఇదే సమస్యపై ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడంతో గ్రామంలో చికెన్‌గున్యా, డెంగ్యూ, మలేరియా టైపాయిడ్ వచ్చి ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని కోరారు.

## సమ్మెకు ఎస్‌పిఆర్‌డి మద్దతు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ సంపూర్ణమైన మద్దతు తెలుపుతుందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వికలాంగులు సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సురుపంగా ప్రకాశ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లపల్లి స్వామి, జిల్లా కోశాధికారి కొత్త లలిత, మండల అధ్యక్షుడు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి గిరికల లింగస్వామి, మండల ఉపాధ్యక్షుడు నరసింహా, సహాయక కార్యదర్శి పున్నా శ్రీధర్, నిమ్మల శ్రీను, మంగ శ్రీను పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు ఆర్‌టిసి బస్సులను కేటాయించాలి

**ప్రజాపక్షం/భువనగిరి :** ప్రభుత్వ పాఠశాలలకు ఆర్‌టిసి బస్సులను కేటాయించి, విద్యార్థులను బస్సులో ఉచితంగా స్కూల్‌ను తీసుకువచ్చే విధంగా ఏర్పాటు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ మహారాజ్ అన్నారు. సోమవారం స్థానిక బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో బిసి,ఎస్సి,ఎస్టి జెఏసి మరియు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అద్యక్షులు డాక్టర్ విశారధన్ మహారాజ్ ఆదేశాల మేరకు బడి బాటకు విద్యార్థులు రావాలంటే ఫ్రీ బస్సు విద్యార్థుల ఇంటికి రావాలని, ప్రభుత్వ స్కూల్స్ అన్నింటికీ ఆర్‌టిసి బస్సులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నరేందర్ మహారాజ్, బిసి,ఎస్సి,ఎస్టి జేఏసి జిల్లా నాయకులు లింగస్వామి, గాలయ్య, శాంతికుమార్, శ్రీకాంత్, మహేష్, రాఖేష్, శ్రీకాంత్, నరేష్, వెంకటేష్, నగేష్, లింగస్వామి, నవీణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.






## 9న దేశవ్యాప్త సమ్మె

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సార్వత్రిక సమ్మెలో సమస్త కార్మికులంతా పాల్గొని, సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సమ్మె బుక్ లెట్స్‌లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుండెబోయిన వెంకటేశం, నాయకులు గుండెబోయిన రాజు, కోట శ్రవణ్, ఆంజనేయులు, జిపి కార్మికులు మాధవి, సుశీల, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మొహర్రం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో జరిగిన మొహర్రం వేడుకలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. ఈ మొహర్రం వేడుకలులో మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీవైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, తదితర నాయకులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున దేవునికి మొక్కులు చెల్లించుకున్నారు. సిఐ నవీన్‌కుమార్, ఎస్ఐ అజ్మీర రమేష్‌లు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## నేడు ఉచిత రేబిస్ టీకాలు

**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** నేడు ప్రపంచ జునోటిక్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పశువైద్యశాలలో మంగళవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు పెంపుడు కుక్కలకు, పిల్లులకు ఉచితంగా రేబిస్ నివారణ టీకాలు వేయడం జరుగుతుందని మండల పశువైద్యాధికారి ఆర్.వినయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పెంపుడు జంతువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సమ్మె నోటీస్ అందజేత

**ప్రజాపక్షం/చిట్యాలః** జులై 9న తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీస్‌ను ప్రభుత్వ పాఠశాలల్లో భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు స్థానిక మండల విద్యాధికారి సైదానాయక్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ మండల శాఖ అధ్యక్షురాలు మేడి హంస మాట్లాడుతూ కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలనే డిమాండ్‌తో జరుగుతున్న సమ్మెలో తమ సంఘం సంపూర్ణంగా పాల్గొననున్నట్లు వెల్లడించారు. నాయకులు బొలుగూరి నీలమ్మ, జిట్ట రమాదేవి, బేబి తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాక గ్రామంలో ప్రధాన రోడ్డుకు మరమ్మతులు చేయాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని దుబ్బాక గ్రామంలో గుంతలమయమైన రామన్నపేట అమ్మనబోలు ప్రధాన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్అండ్‌బీ కార్యాలయంలో వారు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. దుబ్బాక గ్రామ పరిధిలో ఉన్న ప్రధాన రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా గుంతలమయంగా మారి ప్రయాణీకులు ఇబ్బందులుపడాల్సి వస్తుందన్నారు. తాత్కాలిక మరమ్మతు కోసం మట్టిపోయగా బురదమయంగా మారి ప్రయాణీకులకు ఇబ్బందిగా మారిందన్నారు. అనేక సార్లు సమస్యను పరిష్కరించాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు గుండాల నరేష్, నాయకులు వేముల అశోక్, గట్టు సుందర్, పుట్టల ఉదయ్‌కుమార్, కొమ్ము నరేష్, జ్యోతిబసు, పవన్, సాయి, ఏటెల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, అక్రమ ఇసుక మాఫియాకు కోదాడే అడ్డా



**మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లం మల్లయ్యయాదవ్**

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ డివిజన్ వ్యాప్తంగా గత సంవత్సరన్నర కాలంగా పోలీసులు, సంబంధిత అధికారుల మద్దతుతో యదేశ్చగా గంజాయి, ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి లక్ష్యమని గొప్పలు చెప్పుకునే మంత్రి ఉ త్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి దంపతులు నిఽలువరించలేకపోయారని, పాలన గాడి తప్పిందని కోదాడ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం కోదాడలోని తన నివాసంలో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఆంధ్ర సరిహద్దు నుండి గంజాయి కోదాడ డివిజన్‌లోని మండలాలతోపాటు గ్రామాల్లో కూడా విక్రయిస్తుండటంతో యువకులు మత్తులో మునిగినిర్వీర్యం అవుతున్నారని, ఇటీవల కోదాడ మండలంలోని దొరకుంట, అనంతగిరి మండలంలోని పలు గ్రామాల్లో గంజాయి పట్టుబడ్డ విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాజయం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, చింత కవితారెడ్డి, నర్సిరెడ్డి, భూపాల్‌రెడ్డి, సురేష్, నయీం, మధుసూదన్‌రెడ్డి, కర్ల సుందర్‌బాబు, రామారావు, వెంకట్, చంద్రశేఖర్, ఇమ్రాన్‌ఖాన్ పాల్గొన్నారు.

## పది టాప్ విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** 2024/25 విద్యా సంవత్సరంలో మండలంలోని మునిపంపుల జడ్పీహైస్కూల్‌లో పదవ తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు సోమవారం సేవాభారతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నగదు బహుమతిని అందచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడ్డి స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రధాన పోషకులు మన్నె పద్మారెడ్డి 523 మార్కులు సాధించిన అయేషా తనీమ్‌కు రూ.1216, 515 మార్కులు సాధించిన జనపాల మానసకు 1016, 509 మార్కులు సాధించిన పెద్దబోయిన నిఖిల్‌కుమార్‌కు రూ.816 అందించారు. అదేవిధంగా 9వ తరగతిలో మొదటి మూడు స్థానాలు పొందిన వారికి కూడా బహుమతి అందచేస్తానని ప్రకటించారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పెద్ది దామోదర్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్టా యాదయ్య, న్యాయవాది యాదాసు యాదయ్య, ఏలూరి రవి, తొల్పునూరి చంద్రశేఖర్, మామిడి అంజిరెడ్డి, హెచ్ఎం ధర్మేందర్, సేవాభారతి సభ్యులు, మిర్యాల శ్యాంసుందర్, ప్రభాకరాచారి, నరసింహా, మేకల మల్లారెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చక్రపాణి, ఉపాధ్యాయులు తిరుమల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నాన్ టీచింగ్ సిబ్బందికి వేతనాలు పెంచాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కేజీబీవీలలో నాన్ టీచింగ్ వర్కర్స్‌కు నైట్ డ్యూటీలు రద్దు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలకు పెంచాలని కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గంట నాగయ్య ప్రభుత్వం డిమాండ్ చేశారు.సోమవారం ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ జిల్లాలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్నా నాన్ టీచింగ్ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించబడిన డ్యూటీ టైమ్ థ్మ్ ప్రకారం కాకుండా కేజీబీవీ లలో నైట్ డ్యూటీలను నాన్ టీచింగ్ వర్కర్స్ కు కూడా కేటాయిస్తున్నారని తెలిపారు . ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విద్యార్థినీలకు వంటలు వండి, పిల్లలకు వడ్డించి, తరగతి గదులు, బాత్రూం, మరుగుదొడ్లు శుభ్రం చేసి పొద్దస్తమానం పనిచేసి మళ్లీ నైట్ డ్యూటీలు కూడా చేయాలంటే నాన్ టీచింగ్ వర్కర్లపై శారీరిక శ్రమ అదనపు పని భారం పడుతుందన్నారని దీంతో మానసికంగా ఆవేదనకు గురవుతున్నారని, డ్యూటీ చార్ట్ ప్రకారం అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టియు జిల్లా నాయకులు బొంగరాల నరసింహ, కేజీబీవీ యూనియన్ నాయకులు జి నర్మద,ఎం అంజమ్మ, సిహెచ్ విజయలక్ష్మి,డి సునీత, జి పూలమ్మ, ఏ లక్ష్మి, వి మంగమ్మ, యాదమ్మ, ఎం కమలమ్మ, ఆర్ అలివేలు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌పిఆర్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ డంపింగ్‌యార్డుకు అతి సమీపంలో ఎస్‌పీఆర్ పాఠశాల, హాస్టల్‌ను నిర్వహించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎస్‌పీఆర్ పాఠశాల స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. సోమవారం ఆయన సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందచేసి మాట్లాడారు. మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ సమీపంలో ఎస్‌పీఆర్ పాఠశాల, హాస్టల్‌ను డంపింగ్‌యార్డుకు అతి సమీపంలో నిర్వహించడం వల్ల డంపింగ్‌యార్డు నుంచి వచ్చే పొగ, దుర్వాసన వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతారని, అదేవిధంగా పాఠశాల ఆవరణ నుంచి హెవీ విద్యుత్ లైన్ వెళ్తుండడం వల్ల విద్యార్థులు రేడియేషన్‌కు గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గంగాధర్, నరేష్, శైలేందర్, రమేష్, నవీన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ పంపిణీ



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామంలోని ఎంపిపిఎస్ విద్యార్థులకు నల్లగొండకు చెందిన స్నేహా లయన్స్ క్లబ్ వారు విద్యార్థులకు షూ, సాక్స్‌లను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా చైర్ పర్సన్ సిలువేరు చంద్రావతి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు కంభంపాటి విజయలక్ష్మి, సభ్యులు వట్టిపల్లి పద్మ, మామిడి పద్మ, జెల్ల ఇందిర, గోలి రజని, బండారు పుష్ప, తిరునగరి శారద, పాఠశాల ఉపాధ్యాయులు హేమలత, రంగా రామలింగయ్య, పోషం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండలంలోని మండల స్పెషల్ ఆఫీసర్ జూలకంటి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పాఠశాలలోని వంట గదిని, సరుకులు, కూరగాయల నాణ్యత, డ్రైనేజీ, క్రీడా మైదానం, ప్యూరిఫైడ్ వాటర్ సౌకర్యం, పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. తరగతి గదిలో విద్యార్థినిలను పలు ప్రశ్నలు అడిగి సమాదానాలను రాబట్టారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్‌వో పార్వతిని ఆదేశించారు. అనంతరం ఆయన విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ఎంఈవో లావూరి బాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రాజకీయ లబ్ధి కోసమే గుట్టపై రోడ్డును అడ్డుకునే యత్నం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కొంతమంది ముస్లిం నాయకులు వారి రాజకీయ లబ్ధి కోసం లతీఫ్ సాబ్ గుట్టపై రోడ్డు వేయకుండా వారి స్వార్థం కోసం అడ్డుకోవాలని చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు మహమ్మద్ ఖయ్యూం బేగ్, మహమ్మద్ ఇబ్రహీం, సయ్యద్ సమద్, మహమ్మద్ బషీరుద్దీన్ లు ఆరోపించారు. సోమవారం పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడం కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లతీఫ్ సాబ్ గుట్టతో పాటు బ్రహ్మంగారి గుట్టకు రోడ్డు వేయడానికి రూ.140 కోట్లు మంజూరు చేయించాడని అన్నారు.ఆదివారం కొంత మంది నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసుకొని అయిపోయిన తర్వాత కొందరు నాయకులు సొంతంగా ఒక వీడియోను విడుదల చేసి దానిలో వారు హద్దులు మీరి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని దీన్ని తీవ్రంగా ఖండించారు. మరోసారి ఇటువంటి భాషను మాట్లాడితే సహించేది లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఫసహత్ అలీ బాబా, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ మహబూబ్ అలీ, మహమ్మద్ అమేర్, మహమ్మద్ ఖలీల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జహంగీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా చూడాలి

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండలంలో వాన కాలం సీజన్‌లో రైతులకు అవసరమైనంత యూరియాను అందుబాటులో ఉంచి యూరియా కొరత లేకుండా చూడాలని సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ వ్యవసాయ అధికారులకు సూచించారు. సోమవారం ఆయన చండూరులో మాట్లాడుతూ వానాకాలం సీజన్ ప్రారంభంలోనే కొందరు ఫర్టిలైజర్ షాపుల వారు యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించి యూరియా కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు. చండూరు మండలంలో ఉన్న అన్ని ఫర్టిలైజర్ షాపుల్లో యూరియా నిల్వలను నోటీస్ బోర్డుపై ఉండే విధంగా ప్రతి రోజు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయాలన్నారు. యూరియా కొరతను సృష్టిస్తూ అధిక ధరకు యూరియా అమ్ముతున్నారని అన్నారు. ఇప్పటికే రైతులు నకిలీ పత్తి విత్తనాలతో మోసపోయారని , సరైన వర్షం లేక నాటిన విత్తనాలు మొలకెత్తక పోవడంతో అయోమయంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇబ్బందుల్లో ఉన్న రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తే సిపిఐ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపడుతామని సతీష్ కుమార్ హెచ్చరించారు.రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు వెంకటేశ్వర్లు , బండమీది వెంకన్న దోటి వెంకన్న పాల్గొన్నారు.

# మా ఇండ్ల స్థలాలు మాకు ఇప్పించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గత 45 సంవత్సరాలుగా కబ్జా మీద ఉన్న ఇండ్ల స్థలాలపై మాకు హక్కులు కల్పించి, మాకు ఇప్పించి, మాకు న్యాయం చేయాలని మునుగోడు మండలం, తుర్కగూడెం గ్రామానికి చెందిన దళితులు జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నల్లగొండ జిల్లా మునుగోడు మండలం, తుర్కగూడెం గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన పలువురు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాగ్రామానికి చుట్టుపక్కల ఉన్న భూమిని మేము గత 45 సంవత్సరాలు గా కబ్జా లో ఉన్నామని ఇందిరమ్మ ఇండ్లు తమకు ఇచ్చారని తెలిపారు . ఆ తరువాత గ్రామకంఠానికి ఉన్న ఇండ్ల జాగా ప్రభుత్వం వారు ల్ స్కూల్, హాస్పటల్, హాస్టల్, గ్రౌండ్,పార్క్ కొరకు తీసుకొని ఎస్ఐ,తహాశీల్దారు,సెక్టార్లు అభివృద్ధిని అడ్డుకోకండి అని మాకు చెప్పి వేరే రైతులకు పంట సేద్యానికి కబ్జా చేసి వారికి ఇస్తున్నారని ఆరోపించారు. మా ఇండ్ల స్థలాల మీద దౌర్జన్యం చేసి వేరే రైతులకు వ్యవసాయ భూమికి వాడుకోవడానికి ఇస్తున్నారని ఇట్టి విషయంపై అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మా ఇండ్ల జాగాలను, రేకుల కొట్టాలను తొలగించి దౌర్జన్యంగా తీసుకున్నారని. ఇ విషయాన్ని పరిశీలించి, గత 45 సంవత్సరాలుగా మేము కబ్జా మీద ఉన్న ఇండ్ల స్థలాలను మాకు ఇప్పించి మాకు న్యాయం న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు.

# మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మోదీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఈనెల 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య పిలుపునిచ్చారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని ఇందిరాభవన్‌లో ఆల్ ట్రేడ్ యూనియన్ల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా,కార్మిక పరిపాలనకు నిరసనగా ఆల్ ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో ఈనెల 9న హుజూర్‌నగర్ లో ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య భారీ ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ఐఎన్‌టియుసి అధ్యక్షులు చిట్యాల అమర్‌నాద్ రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్,ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షులు మేళ్ళచెర్వు ముక్కంటి, జెట్టి ప్రసాద్,సలికంటి జానయ్య,చప్పిడి సావిత్రి,మేకపోతుల వీరబాబు,కోళ్ళూరి రాము,సుబ్బారావు,వీరన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కార్మిక వ్యతిరేక చట్టాలన నిరసిస్తూ ఈనెల 9న చేపట్టనన్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 26కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని ఆరోపించారు. కార్యక్రమంలో వ్య.కా.స రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయీద్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న, రామ్మూర్తి, దుండిగల అంజయ్య, అంజిబాబు, చాంద్‌పాషా, సైదులు, సుకన్య, భిక్షం, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

# జిల్లా అడిషనల్ కోర్టు ఎపిపిగా రఘురామరావు నియామకం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది చిరుమర్రి రఘురామరావు నల్లగొండ జిల్లా అడిషనల్ సెషన్ కోర్టు (మిర్యాలగూడ) అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట డైరెక్టర్ ప్రాసిక్యూషన్ సాంబశివారెడ్డి చేతుల మీదుగా ఏపీపీ పత్రాన్ని రఘురామరావు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి, మిర్యాలగూడ వివిధ కోర్టుల జడ్జీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం సహాయ నిధి వరం

**ప్రజాపక్షం/చండూరు:** సీఎం సహాయ నిధిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం అన్నారు. మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి సహకారంతో మండలంలోని వివిధ గ్రామాలలోని లబ్ధిదారులకు మంజూరైన 6లక్షల 13వేల ఐదు వందల రూపాయల చెక్కును సోమవారం చండూరులో ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి , కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఎండి సుజాఉద్దీన్ ,ఎఎంసి డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు , మాజీ సర్పంచ్‌లు సాపిడి రాములు , కృష్ణారెడ్డి , విష్ణు వర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.





# రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌కి ఎంపిక

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్‌లోని సెయింట్ జోసఫ్ పాఠశాల విద్యార్థులు ఈనెల 6న సూర్యాపేట గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో జరిగిన అండర్ 18 బాస్కెట్ బాల్‌సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి పాఠశాల పిఈటి కిరణ్ కుమార్ తెలిపారు. ఎంపికైన వారిలో జే సుప్లవి రాజ్, ఎస్‌కె రిజ్వానా, డి కరుణ, కే మహేష్ , జహీరా, బి పూజలు ఉన్నారని వారు ఈనెల 11 నుంచి 13 వరకు గద్వాల జిల్లా ఉత్తనూర్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు తెలంగాణ తరపున ప్రతినిద్యం వహించినట్లు కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లలిత, కరస్పాండెంట్ సిస్టర్ మత్తిన,సిస్టర్ క్లారా, ఉపాధ్యాయులు అభినందించారు.

# గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ స్వీకరణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ పట్టణానికి చెందిన సాగర్ల సత్తయ్య తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. సోమవారం వరంగల్ కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవంలో సాగర్ల సత్తయ్యకు గవర్నర్ డాక్టరేట్ పట్టా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐసిటి డైరెక్టర్ డి శ్రీనివాసరెడ్డి, విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సత్తయ్య ప్రస్తుతం తాటికల్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా సత్తయ్యను పలువురు కవులు, సాహితీవేత్తలు అభినందించారు

# ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని 3వ,వార్డు,శేషమ్మ గూడెం లో తెలంగాణ ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ నాయకులు గాదరి ఆనంద్ అనారోగ్యం కారణంగా మరణించడం తో సోమవారం శేషమ్మ గూడెంలో ఆనంద్ బౌతిక కాయాన్ని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామన్నాని తక్షణ సహాయంగా 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, నాయకులు పేర్ల అశోక్,జెరిపోతుల సైదులు, కొప్పు మహేష్, మెండు చంద్రశేఖర్ రెడ్డి, గుండ్ల పల్లి ఆదినారాయణ ఉన్నారు.

# కాంగ్రెస్ హయంలోనే అభివృద్ధి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** గత ప్రభుత్వం సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి వదిలిపెట్టిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో అట్టి పనులను ప్రారంభించనట్లు మాజీ ఎంపిటీసిల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం పలు అభివృద్ధి పనులపై దృష్టి సారించడంతో వార్డు సభ్యులు, వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణం అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యానాల రామ్‌రెడ్డి, వేముల సత్తయ్య గౌడ్, 13వ వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీను, సూరబోయిన ప్రసాద్ పాల్గొన్నారు.



## పెంపుడు జంతువుల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/చిట్యాల:** పెంపుడు జంతువులు కుక్క, పిల్లుల పట్ల వాటి యజమానులు అప్రమత్తంగా ఉండాలని లేనట్లైతూ జూనోసిస్ వ్యాధి బారిన పడే అవకాశాలుంటాయని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి జివి రమేష్ అన్నారు. సోమవారం ప్రపంచ జూనోటిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పశు వైద్యశాలలో ఏర్పాటు చేసిన రేబిస్ వ్యాధి నివారణ టీకా శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ క్రమం తప్పకుండా పెంపుడు జంతువులకు రేబిస్ టీకాలు వేయించాలని లేనిపక్షంలో యజమానులు ప్రమాదాల బారిన పడతారని అన్నారు. ఈ శిబిరంలో 61 పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అభినవ్, అమరేందర్ సిబ్బంది సైదులు, శ్రీనివాస్, మల్లారెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ లోని అంతరాష్ట్ర పోలీస్సరిహద్దు తనిఖీ కేంద్రం వద్ద సోమవారం సాయంత్రం నందికొండ ఎస్సై ముత్తయ్య ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలను ఈ సందర్భంగా తెలీక పాటి వాహనాలు భారీ వాహనాలతో పాటు ద్విచక్రవాహనాలను ఆపి వారికి బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా,ట్రాఫిక్ నిబంధనలుపాటించకపోయినా, వాహనాలకు అనుమతి పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. రెండు రోజుల క్రితం ఇదే ప్రదేశంలో వాహనతనిఖీలు చేస్తూ ఉండగా అంతరాష్ట్ర బైకు దొంగను పట్టుకొని బైకులు స్వాధీనం చేసుకోవడం గమనార్హం. పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శంకరయ్యకు నివాళులు

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ సోదరుడు బీసు శంకర్ గౌడ్ మృతి చెందగా మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్ శంకర్ మృతికి సంతాపం తెలిపారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత, కోరే బిక్షపతి, పంజాల వెంకటేష్, రమేష్, ఎల్.రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలను రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనదని అఖిలభారత విప్లవ రైతుసంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నరసిహ్ ఆరోపించారు.ఈనెల 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం రెండు గంటల నుండి 5:30 గంటల వరకు జరుగు రాష్ట్ర కమిటీ సమావేశల కరపత్రలను నల్లగొండ పట్టణం మున్సిపల్ పార్క్ ఆవరణలో ఆవిష్కరంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసగించింది దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల్లో విద్వేషాలు మూఢనమ్మకాలు పెంచి పోషిస్తుంది అన్నారు. కులము,మతం ద్వారా రైతుల కార్మికుల సమస్యలు పరిష్కారం కావు రైతుల పంటలకు డాక్టర్ స్వామినాథన్ కమిషన్ నివేదిక అమలు చేసి పంటలకు గిట్టుబాటు ధర పెంచి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. జూలై 9 దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మికుల సమ్మెను బలపరచండి సంజన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకట రెడ్డి,మెరుగు వసంత కుమార్,బైరి సత్తయ్య,ధోని లింగారెడ్డి,వేంపల్లి మల్లయ్య పాల్గొన్నారు.



## దళిత వాడల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరి** : దళితవాడల అభివృద్ధికై నిధులు మంజూరు చేయాలని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 8వ వార్డు రామ్ నగర్‌లో కమ్యూనిటీ హాల్, పాఠశాల నూతన భవన నిర్మాణం, సీతానగర్, జంకన్ గూడెం కాలనీలలో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు ప్రారంభించాలని కోరుతూ సోమవారం 8వ విర్డుల్లో ఉన్న సమస్యలను గురించి వినతి పత్రం ద్వారా ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి మున్సిపల్ పట్టణంలో గత టిఆర్ఎస్ కౌన్సిలర్ పాలకవర్గం 10 సంవత్సరాల నిర్లక్ష్యం వల్ల రాంనగర్ అంటే నేడు అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన కాలనీలో డ్రైనేజీలు లేక మురికి నీరు నిలువ ఉంటుందని దీనివల్ల ప్రజలు రోగాల బారిన ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సీతా నగర్ జంకన్ గూడెం కాలనీలలో డ్రైనేజీ సరిగ్గా లేక ప్రజలు ప్రయోగాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఆయనతోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుత రమేష్, కుర్మ సుధాకర్, ఎండి ఇఫ్తాకర్, కరుణాకర్,పరశరామ్, ఏడవెల్లి శ్రీను, ఎండి షఫీ పాల్గొన్నారు.

# పూర్ణగిరి ఆలయంలో చోరీ

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : గుర్తుతెలియని దుండగులు హుండీని పగలగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకెళ్లిన సంఘటన మండల పరిధిలోని నమత్ పల్లి గ్రామంలో పూర్ణగిరి సుదర్శన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో గల పూర్ణగిరి స్వయంభు శ్రీ సుదర్శన లక్ష్మీ నరసింహ ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు హుండీ పగలగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకెళ్లారు. సోమవారం గుడిని తెరిచి చూడగా పనిచేసే సిబ్బంది హుండీ పగలగొట్టి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. సంఘటన స్థలాన్ని సిఐ చంద్రబాబు, రూరల్ ఎస్సై అనిల్ కుమార్ సందర్శించి వివరాలను సేకరించారు. కాగా ఆలయ చైర్మన్ సురేందర్




రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## ఓటరుగా నమోదు చేసుకోవాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని రాజస్వ మండలాధికారి కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన బిఎల్ఓల శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. అనంతరమైన మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల కొరకు బిఎల్ఓలు సమగ్రంగా ఓటర్ లిస్ట్ తయారు చేయాలని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేపట్టాలి అధికారులు ప్రోత్సహించాలని కోరారు. ఈ శిక్షణ తరగతుల్లో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో వై.శ్రీనివాస్ రెడ్డి, శిక్షణ అధికారి డిఎల్ఎంటి నర్సిరెడ్డి, ఏఎల్ఎమ్టి చిత్ర రంజన్, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## అర్‌పిలకు గౌరవ వేతనం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/తుంగతుర్తి (తిరుమలగిరి)** : ఆర్పిలకు గౌరవ వేతనం 21వేలు అందించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆదుకోవాలని తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఆర్పి యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్పిల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి మాట్లాడుతూ శ్రీనిధి నుండి పావల వడ్డీ విఎల్ఆర్ నుండి వచ్చిన 6వేల రూపాయలతో ఆర్పీలు జీతాలు ఇస్తున్నారని, ఆరువేల రూపాయలతో కుటుంబాలు ఎలా పోషించుకోవాలని అన్నారు. గత ప్రభుత్వాలు ఆర్పీలను పట్టించుకునే పరిస్థితిలేదన్నారు. ఇప్పుడైనా ఇందిరమ్మ రాజ్యం తెలంగాణ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆర్పీల సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని, ఈనెల 14న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తుంగతుర్తికి వస్తున్నారని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు మంత్రాల పద్మ, నూకల విజయ, దొంతగాని నాగమణి, పద్మ, సావిత్ర పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యావనరులు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన వనరులను అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరించాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని చౌడంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సమకూర్చిన రాత పుస్తకాలను పంపిణి చేశారు. ఈసందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ చదువు అనేది విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన ఆయుధమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం నింపుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలుగుబెల్లి శ్రీలతరెడ్డి, గడగోజు ఎల్లా చారి, చెరుకుపల్లి రవి, కళ్ళేపల్లి గోపాల్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగా గురువులకు సన్మానం




**ప్రజాపక్షం/చౌటుప్పల్** : సర్వే జన సుఖినోభవంతు ఫౌండేషన్ నాల్గవ వార్షికోత్సవవం , సోమ జనార్ధన్ రెడ్డి 86వ జన్మదినాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ మండలం ఎస్ లింగోటం గ్రామం ధ్యాన మందిరంలో సోమవారం ఫౌండేషన్ చైర్మన్ సోమ శ్రీనివాస్ రెడ్డి, రాధికా రెడ్డిల ఆధ్వర్యంలో యోగా గురువులందరికి ఆత్మీయ సన్మానం చేసారు. ఇట్టి సన్మాన కార్యక్రమంలో యోగా గురువు పతాంజలి రాష్ట్ర అధ్యక్షుడు శివుడు గురూజీ మరియు ఆది యోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్ తుల్జపూరి వినోద్ కుమార్ గురూజీ, కర్ణాకర్ గురూజీ, సత్యం గురూజీ, రుక్మిణి మాతాజీ, దీక్షిత్ స్వామి గురూజీ శ్రీనివాస్ గురూజీ, రమేష్ బాబు గురూజీ, పాండు గురూజీ, రామ్ రెడ్డి గురూజీ, గోపాల్ గురూజీ, సంధ్య గురూజీ, పాపయ్య గౌడ్ గురూజీ, హరీష్ గురూజీ, సాత్విక్ గురూజీ, మల్లేష్ గురూజీ, రామ్ రెడ్డి గురూజీ పాల్గొన్నారు.

## 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

**ప్రజాపక్షం/గుండాల:** దేశ వ్యాప్తంగా జూలై 09న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర రంగ సమాఖ్యలు నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/కోదాడ:** ఎస్సీ వర్గీకరణతో దళితులందరికి రాజ్యంగ ఫలాలు దక్కుతున్నాయని ఎమ్మార్పీఎస్ దక్షణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతబాబు మాదిగ అన్నారు. సోమవారం ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని గాంధీనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ నాయకులు కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, చీమ శ్రీను, నెమ్మాది సురేష్, పల్లెటి లక్ష్మ ణ్, బాణాల అబ్రహం, ఏర్పుల చిన్ని, స్వామి, పిడమర్తి బాబురావు, సోంపంగు శ్రీను, కాసర్ల రాజు, ఇటికల మధు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో గత 30 ఏళ్లుగా చేసిన పోరాటాలు, ఉద్యమాలు, అమరుల త్యాగాల మూలంగా ఎబిసిడి వర్గీకరణ సాధించామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వాణిజ్యసెంటర్‌లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ



దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కనుక జానయ్య, చింత సైదులు, లింగయ్య, బొడ్ల పరుశురాం, నాగరాజు, ఉపేందర్, పదిడల శ్రవణ్, వెంకటేష్, నాని, సాయి, మురారి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఎస్సి వర్గీకరణ రథసారధి పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను, ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో ఎంఆర్‌పిఎస్ సినియర్ నాయకులు, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు ఆధ్వర్యంలో, చింతకుంట్ల గ్రామాలలలో ఎంఆర్‌పిఎస్ సినియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు వస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రావులు వెంక



టేశ్వర్లు, ఏడుపుల మల్లయ్య, పిల్లి శ్రీనివాస్, పందుల భద్రి, ఎడ్ల శ్రీనివాస్, కూర దేవేందర్, కూర సాలయ్య, పంది అంజయ్య, రామస్వామి, లక్ష్మ య్య, అనిల్, పెద్ద ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చిట్యాలః** అనాదిగా మాదిగ వర్గానికి విద్యా, ఉద్యోగ రంగాలలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు బుస్సు శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఎంఆర్‌పిఎస్ ఆవిష్కరణ దినోత్సవ సందర్భంగా గ్రామంలో నాయకులు ర్యాలీని నిర్వహించి, జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుబ్బ కుమార స్వామి, నర్సింహ్మా, కత్తుల లింగస్వామి, బుస్సు మధుసూదన్, రెడపాక మల్లయ్య, బుస్సు శ్రీనివాస్, రెడపాక శంకర్, కాసర్ల రాజు, జిల్లా వెంకటేష్, బోయ మత్స్యగిరి, కురుమతి లింగస్వామి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బీబీనగర్ :** ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడి నేటితో 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంజీవయ్య కాలనీలో ఏర్పాటు చేసిన జెండా పండుగకు ముఖ్యఅతిథిగా హాజరై గోలి పింగళి రెడ్డి మాట్లాడుతూ మందా కృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లగాగి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు గోల్కొండ మహేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జండా ఎగరవేశారు. అనంతరం గోలి పింగళి రెడ్డిని శ్రీనివాస్ గుప్తలను శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొట్ట వెంకటేశ్వర్లు, పుట్ట నవీన్ కుమార్, దేవరకొండ శ్రీనివాస్, పుట్ట యాదమ్మ పాల్గొన్నారు.

ప్రజాపక్షం/బీబీనగర్ : వివిధ గ్రామాల్లో జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బీబీనగర్ మండల ఇన్చార్జి ఇటికాల దేవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రం బాబు జగజీవన్ రామ్ విగ్రహ సమీపంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసి ఉత్సవాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, సోమవారం శంకర్, మద్దూర్ జంగయ్య, పెరుమాళ్ళ అమరేందర్, హోలియో దాసరి రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్, పొట్ట నవీన్ కుమార్, పొట్ట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి;** ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిండి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌పిఎస్ డిండి మండల అధ్యక్షులు జంతుక రేణయ్య మాదిగ హాజరై ఎంఆర్‌పిఎస్ జెండాను ఎగరవేశారు. అనంతరం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 30 సంవత్సరాల ఎంఆర్‌పిఎస్ ఉద్యమ ప్రస్థానంగురించి, సాధించిన విజయాల గురించి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల కుమార్, ఎంఆర్‌పిఎస్ సినియర్ నాయకులు రామకృష్ణ, శ్రీను, సలయ్య, అనిల్, చిరంజీవి, శ్రవణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.





## కులమతాలకు అతీతంగా పీర్ల పండగ

**ప్రజాపక్షం/హాలియా:** కులమతాలకు అతీతంగా పీర్ల పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని హాలియా మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ యడవల్లి అనుపమా నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఇబ్రహీంపేట గ్రామంలో పీర్ల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.అనంతరం పీర్ల తో కులమతాలకు అతీతంగా ఊరేగింపు చేశారు.ఈసందర్భంగా యడవల్లి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఉత్సవాలు కుల మతాలకు అతీతంగా నిర్వహిస్తారన్నారు.ఈకార్యకర్రంలో అస్లం, మహ్మద్ అక్బర్,గఫూర్,ప్రభాకర్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని, పోచంపల్లి టౌన్‌లో శ్రీ లక్ష్మీ ఇకో ఫోమ్ కారు వాషింగ్ సెంటర్‌లో చత్తిష్ ఘడ్ రాష్ట్రనికి చెందిన మైనర్ బాలుడుతో పనిచేయిస్తున్నందువలన యజమాని మల్లెపల్లి సురేందర్ రెడ్డి పై బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి సోమవారం తెలిపారు.



## మృతుడి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ సోదరుడు బీసు శంకరయ్య మృతి చెందగా మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాస కవిత, నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరె బిక్షపతి, గడ్డం దశరథ గౌడ్, కోల సత్తయ్య, నాతి రాజు, కోరి వెంకన్న, రంగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కును అందజేత

**ప్రజాపక్షం/ఎర్రవల్లిః** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండల పరిధిలోని వల్లూరు గ్రామానికి చెందిన జహంగీర్ భాష కి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.12,000 రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/పాల్వంచ :** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసనగా ఈ నెల 9వ, తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుండి నటరాజ్ సెంటర్, శాస్త్రీ రోడ్, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ మీదుగా బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, దమ్మపేట సెంటర్‌కు చేరుకొని అనంతరం తిరిగి నటరాజ్ సెంటర్ కు చేరుకొంది. అనంతరం నాయకులు మాట్లాడుతూ ... కార్మికులు పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకొన్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాసి వేస్తున్నదని మండిపడ్డారు. కార్మికులకు వ్యతిరేకంగా, కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను తెస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటు పరం చేయటం నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన కార్మిక, రైతు వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డి మాండ్ చేశారు. లేనిచో దేశ వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట నాయకులు బండి నాగేశ్వరరావు, నరహరి నాగేశ్వరరావు, శనిగరపు శ్రీనివాస్, ఇట్టి వెంకటరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, డి. సుధాకర్, నిమ్మల రాంబా బు, చెన్నయ్య, కే. శ్రీనివాసరావు, వై. వెంకటరామయ్య, శ్రీను నాయక్, ఐఎన్‌టియుసి నాయకులు ఎస్‌ఏ. జలీల్, రాంచందర్, సిఐటియు నాయకులు దొడ్డా రవికుమార్, తులసీరామ్, సత్య, టియుసిఐ నాయకులు గోనెల రమేష్, వేల్పుల రమేష్, కుంజా భాస్కర్, ఐఎఫ్‌టియు కే. వెంకటేశ్వర్లు, ఏఐటియుసి, ఐఎన్‌టియు, సిఐటియు,, పలు సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

